# సీఎం కేసీఆర్ సభకు జన నీరాజనం

**కదిలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు**

**జై కేసీఆర్ నినాదాలతో మార్మోగిన సభ**

**కార్యకర్తలలో జోష్ నింపిన కేసీఆర్ ప్రసంగం**

ఖమ్మం, నవంబర్ 5: ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు నగర ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నీరాజనం పలికారు. ఉద్యమ రథ సారథి, సీఎం కేసీఆర్‌కు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు నగర వాసులు పోటీపడ్డారు. ఆదివారం ఉదయం నుంచే కేసీఆర్ సభకు వెళ్లేందుకు ఆయా కాలనీవాసులు, వ్యాపారులు, కార్మికులు సంసిద్ధులు అయ్యారు. ఆయా డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, యువజన, విద్యార్థి విభాగం, మహిళా విభాగం, ఇతర అనుబంధ సంఘాల బాధ్యులు, కార్పొరేటర్లు, నామినేటెడ్ సభ్యులు వీధుల్లో విస్తృత ప్రచారం చేశారు. దినసరి కూలీలు, వ్యాపారులు, కార్మికులు పనులకు సెలవు పెట్టి మరీ కేసీఆర్ సభకు వచ్చిన తీరు ఆ పార్టీ నాయకుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని కలిగించింది. నెల రోజులుగా పువ్వాడ అజయ్‌కుమార్, ఆయన సతీమణి చేసిన ప్రచారం ప్రభావం నగరవాసులపై స్పష్టంగా కనిపించింది. తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్దిదారులు కుటుంబ సభ్యులతో కలిసి సభకు రావడం విశేషం. కేసీఆర్ చేసిన మేలు, నగర అభివృద్ధికి అజయ్‌కుమార్ చేసిన కృషికి తమ వంతు మద్దతుగా సభకు రావాల్సిన అవసరం ఉన్నదని నగరవాసులు బాహాటంగానే చెప్పారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ద్వారానే మరింత ప్రయోజనం చేకూరుతుందనే విశ్వాసంతోనే కేసీఆర్ సభకు వచ్చినట్లు నగరవాసులు పేర్కొన్నారు.

**కాలనీల్లో నెలకొన్న పండుగ వాతావారణం**

ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభ ప్రభావం ఆయా కాలనీలో స్పష్టంగా కనిపించింది. ఏవీధులో చూసినా, ఏ సెంటర్‌లో చర్చించుకున్నా కేసీఆర్ సభపైనే ముచ్చట్లు. మార్కెట్ కమిటీకి చెందిన కార్మికులు, దడవాయిలు,



మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

అడ్తీదారులు, సైతం వారి దినసరి చర్యల్లో పాల్గొనలేదు, వేకువ జాము నుంచే తమ పనులను ముగించుకున్న గృహిణులు 12 గంటల నుంచే సభాస్థలికి చేరుకున్నారు.

**పాదయాత్ర, ద్విచక్రవాహనాలతో సభాస్థలికి**

సీఎం కేసీఆర్ ఉపన్యాసం దగ్గర ఉండి వినేందుకు గనరవాసులు వేలాదిగా స్వచ్ఛందంగా తరలివచ్చారు. బీఆర్ఎస్ యువజన విభాగం, విద్యార్థి సంఘం బాధ్యులు, ఆయా కళాశాల విద్యార్థులు, పార్టీ అభిమానులు వందలాది ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా సభా స్థలికి చేరుకున్నారు. వన్‌టౌన్, టూటౌన్ ప్రాంతాల నుంచి ఆయా డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, పార్టీ బాధ్యులతో కలిసి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకే సభాప్రాంగణం పూర్తిగా నిండిపోయింది.

**పార్టీ క్యాడర్‌లో జోష్ నింపిన కేసీఆర్**

ఎన్నిల్లో బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు ఓటేయాలి.. కాంగ్రెస్ నాయకుల కుట్రలను ఎలా ఎండగట్టాలి.. ఆంధ్ర నాయకుల కుతంత్రాలను ఎలా ఎదుర్కోవాలి.. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి కేసీఆర్ 16 నిమిషాల ప్రసంగంలో కూలంకుషంగా వివరించారు. దీంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో నూతనోత్తేజం కలిగించినట్లైంది. పువ్వాడకు ఓటస్తే మిమ్మల్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటాడని ఆయన భరోసా ఇచ్చారు.

**హాజరైన నాయకులు**

ఖమ్మంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, పాలేరు, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, లావుడ్యా రాములునాయక్, సండ్ర వెంకటవీరయ్య, జడ్పీ చైర్మన్, మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్‌లాల్, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, అసెంబ్లీ నియోజక వర్గాల సమన్వయ కమిటీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరి రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, రఘునాథపాలెం జడ్పీటీసీ ప్రియాంక, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, యువజన విభాగం అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య, నాయకులు నల్లమల వెంకటేశ్వర రావు, బానోత్ చంద్రావతి, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సుడా డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన ఆర్‌జేసీ కృష్ణ**



కొత్తగూడెంలో సభ ముగించుకుని హెలికాప్టర్‌లో ఖమ్మం చేరుకున్న సీఎం కేసీఆర్‌కు హెలీ ప్యాడ్ వద్ద మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాతా మధు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక బస్సులో మంత్రి, ఎంపీలు, ఇతర నాయకులు సభా స్థలి వద్దకు చేరుకోగానే బీఆర్ఎస్ అసెంబ్లీ నియెజకవర్గాల సమన్వయ కమిటీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## ప్రజలను ఉర్రూతలూగించిన ఆటాపాట

ఖమ్మం, నవంబర్ 5: ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఖమ్మం నిమోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు హాజరైన ప్రజలను మద్దెల సందీప్ కళాబృందం తమ ఆటా పాట, నృత్యాలతో విశేషంగా ఆకట్టుకున్నారు. రాష్ట్ర ఆవిర్భావ పాటలు, తెలంగాణ పాటలు, బంగారు తెలంగాణ పాటలు, సీఎం కేసీఆర్, మంత్రి అజయ్‌కుమార్‌పై రచించిన పాటలు ప్రజలను ఉర్రూతలూగించాయి. కళాకారులు పాడుతున్న సమయంలో మంత్రి పువ్వాడ స్వయంగా పాటలు పాడుతూ ప్రజలను ఉత్సహపరిచారు. కళాకారుల ధూంధాంతో సభా స్థలం ప్రజల ఈలలు, నినాదాలు, నృత్యాలతో దద్దరిల్లింది.

## హృదయ పూర్వక ధన్యవాదాలు

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం, నవంబర్ 5: ఖమ్మం నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు విశేషంగా హాజరై జయప్రదం చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ఖమ్మం నియోజకవర్గ ప్రజానీకానికి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో ధన్యవాదములు తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించేంత వరకు ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అజయ్ కోరారు.

## ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండాలి : ఖమ్మం ఆర్వో ఆదర్శ్ సురభి



మాట్లాడుతున్న ఆదర్శ్ సురభి

ఖమ్మం, నవంబర్ 5: ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, ఖమ్మం ఆర్వో ఆదర్శ్ సురభి అన్నారు. నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఆదివారం నగరంలోని ఎన్ఎస్‌పీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఖమ్మం నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. మూడు రోజుల క్రితం జరిగిన శిక్షణా కార్యక్రమానికి హాజరు కాని వారందరికీ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామని, శిక్షణకు హాజరైన పోలింగ్ అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదర్శ సురభి మాట్లాడుతూ.. ఖమ్మంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు కీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజున, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల నిర్వహణలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, పోలింగ్ రోజు పోలింగ్ ప్రారంభానికి మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల మార్క్ జాబితాపై జాగ్రత్త వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి రెండో శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్వో ఈవీఎంల హ్యాండ్స్ శిక్షణను పరిశీలించి, వారికి అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విధులు చేపట్టాలని ఆర్వో ఆదర్శ్ సురభి తెలిపారు.



సభకు హాజరైన జనం

# ప్రభం 'జనం'

**దారులన్నీ సభవైపే.. జనసంద్రమైన ప్రజా ఆశీర్వాద సభ**

ఖమ్మం ఎడ్యుకేషన్/రఘునాథపాలెం, నవంబర్ 5: ఉత్సాహం ఉరకలేసింది.. అభిమానం ఉప్పొంగింది.. జనకెరటం ఉవ్వెత్తున ఎగసింది.. వెరసి ఉద్యమ గుమ్మం జన సంద్రమైంది. గులాబీ దళపతి కేసీఆర్ సభకు ఖమ్మం నియోజకవర్గం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అభివృద్ధి ప్రధాత కేసీఆర్‌ను చూడాలని, ప్రసంగం వినాలనే అభిమానం ప్రజల్లో స్పష్టంగా కన్పించింది. ప్రజా ఆశీర్వాద సభ చుట్టూ పక్కల ఎక్కడా చూసినా ప్రజలు రోడ్లపై బారులు తీరి కన్పించారు. ఖమ్మం నియోజకవర్గంతోపాటు ఇతర నియోజకవర్గాల నుంచి వేలాదిగా జనం సభకు తరలివచ్చారు. ఖమ్మం నగరంలో ఎటుచూసిన జనసమూహంతో రోడ్లు కిటకిటలాడాయి. వందలాది ప్రైవేట్ వాహనాల్లో ప్రజలు నలుమూలల నుంచి తరలివచ్చారు. మహిళలు, వృద్ధులు, యువత, అభిమానులు సీఎం కేసీఆర్‌కు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో వేలాదిగా హాజరై కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఎటుచూసిన పార్టీ గులాబీ జెండాలతో నగరమంతా గుభాలించింది. ఎస్.ఆర్.అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానమంతా జనసంద్రంగా మారింది. భారీగా తరలివచ్చిన ప్రజలకు ఉత్తేజానిచ్చేలా కేసీఆర్ ప్రసంగం సాగింది. సభ విజయవంతం కావడం, తమ అధినేత ప్రసంగం.. బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

**వేలాదిగా తరలివచ్చిన మహిళలు, యువత**

సీఎం కేసీఆర్ సభకు వేల సంఖ్యలో మహిళలు, యువత హజరుకావడం కొత్త జోష్ నింపింది. కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా మహిళా సాధికారతకు అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ మొదలైన పథకాలు మహిళల్లో మనసును దోచుకున్నాయో.. సభకు వచ్చిన మహిళలను చూస్తే అర్ధమవుతోంది. మరోవైపు యువత కూడా వేలాదిగా సభకు స్వచ్ఛందంగా తరలిరావడం విశేషం. సీఎం మాట్లాడుతున్నంతసేపు.. యువత కేరింతలతో సభాస్థలి మార్మోగింది. సభా ప్రాంగణమంతా కేరింతలతో సందడిగా మారింది.

### సీఎం ప్రసంగాన్ని వినేందుకే వచ్చా..



కేసీఆర్ ప్రసంగం ఎవరి ప్రసంగంతో పోల్చలేం. మళ్లీ బీఆర్ఎస్ పారీనే అధికారంలోకి వస్తది. ఆంధ్రోళ్లు తెలంగాణోళ్లని పట్టించుకోలే. కేసీఆర్ సారూ వచ్చాక ఖమ్మం, తెలంగాణ మొత్తం బాగుపడ్డది. బంగారు తెలంగాణ కేసీఆర్ వల్లనే ఐనది.

**–చిలుమూర్ కోటి, పాండురంగాపురం**

### బీఆర్ఎస్ పాలన భేష్



భారత రాష్ట్ర సమితి పార్టీ పాలన ఎంతో బాగుంది. సీఎం కేసీఆర్ పాలన అద్భుతంగా ఉన్నాయని చెప్పడానికి నిదర్శనం సంక్షేమ పథకాలే. వేల కోట్ల రూపాయాలను ఖమ్మం అభివృద్ధికి కేటాయించి తక్కువ కాలంలో ఎక్కువ ప్రగతి సాధించిన పార్టీ బీఆర్ఎస్. అభివృద్ధికే నా ఓటు.అందరి బాగు కోసం సంక్షేమ పథకాలను పెట్టి మాకు అందిస్తున్న మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్.

**–మేడబోయిన ఉపేందర్, 2వ డివిజన్**

### మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి



ఎన్ని నక్క జిత్తుల పార్టీలు వచ్చినా, ఎన్ని మాయలు చేసినా కారు పార్టీ ముందు నిలబడలేవు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ తెలుసు. మళ్లీ సీఎంగా కేసీఆరే వస్తారు. సంక్షేమ పథకాలు తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్. ఈ పథకాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయి. కేసీఆర్ సారూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడమే కాకుండా అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కింది.

**– భారతిరాణి, ఖమ్మం**

### కేసీఆర్ పాలన అద్భుతం



ఉమ్మడి రాష్ట్రంలో అప్పుడు న్నోళ్లు తెలంగాణకు అన్యాయం చేసింండ్రు. రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ పది ఏండ్లలో చేసిన పాలన అద్భుతం. పక్క రాష్ట్రాలు కూడా మన కెళ్లే చూసేటట్టు అభివృద్ధి చేసిండు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను పెట్టి మా ఇండ్లకు వచ్చి షాదీముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఇండ్లకు పోయి చెక్కులు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమే.

**–రజియాబేగం, టేకులపల్లి**